KAKATIYA UNIVERSITY
Telangana

2లో

ఘనంగా 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సదస్సు

కేయూలో ప్రారంభం

మూడు రోజుల పాటు నిర్వహణ

వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 168 గురువారం | 28 బుధవారం 2023 | పేజీలు : 08 | వెల రూ. 5

GREATER WARANGAL MUNICIPAL CORPORATION

ఇదేం పాలన ?

సిగ్గు పడేలా బల్దియా ఎజెండా

- స్థానిక సమస్యలపై అవగాహన లేని పాలకులు
- గుట్టలుగా పేరుకుపోతున్న సమస్యలు
- చర్చకు అనుమతించని మేయర్
- కార్పొరేటర్లపై తిరగబడుతున్న జనం
- దోచుకోవడం.. దాచుకోవడమేనా అంటూ నిలదీత

వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన నిన్న జరిగిన కౌన్సిల్ సమావేశాన్ని చూస్తే సిగ్గుపడేలా ఉందని ప్రజా సమస్యలపై ఏ మాత్రం అవగాహన ఉన్నవారైనా ఒప్పు కోక తప్పదంటున్నారు ప్రతిపక్ష నేతలు. కార్పొరేటర్లకు కేవలం సిట్టింగ్ ఫీజు చెల్లించేందుకే దీనిని ఏర్పాటు చేసినట్లుగా ఉందంటున్నారు. అక్కడికి వచ్చిన వారు రెండు, మూడు గంటలపాటు టైంపాస్ చేశారు తప్ప స్థానిక సమస్యలపై చర్చే జరుగలేదంటున్నారు. గ్రేటర్ లో గుట్టలుగా సమస్యలు పేరుకుపోతున్నా వాటిని కనీసం ఎజెండాలో చేర్చి చర్చించకపోవడంపై మండిపడుతున్నారు. ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న వారిని మేయర్‌గా ఎంపిక చేస్తే బాగుండేదంటున్నారు. గతంలో ఏ పాలకవర్గం కూడా ఇంత అధ్వానంగా పనిచేయ లేదంటున్నారు. దోచుకోవడం.. దాచుకోవడమే లక్ష్యంగా పాలకవర్గం పనిచేస్తోందంటూ విమర్శిస్తున్నారు. పద్ధతి మార్చుకోకపోతే తగిన గుణపాఠం తప్పదంటూ హెచ్చరిస్తున్నారు. - వరంగల్ వాయిస్, వరంగల్

వివరాలు 2లో..

8లో..

ప్రజాపాలన సందడి

పెద్ద ఎత్తున తరలి వచ్చిన జనం

దరఖాస్తు ఫారాలు లేక పడిగాపులు

పరిశీలించిన స్థానిక కార్పొరేటర్లు, అధికారులు

मेरा जीवन ही मेरा संदेश है

8లో

దాడులను నిరసిస్తూ జర్నలిస్టుల నిరసన

2లో

స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్.. జాతీయ సదస్సుకు మన నేతలు

ఇదేం పాలన?

- సిగ్గు పడేలా బల్దియా ఎజెండా
- స్థానిక సమస్యలపై అవగాహన లేని పాలకులు
- గుట్టలుగా పేరుకుపోతున్న సమస్యలు
- చర్చకు అనుమతించని మేయర్
- కార్పొరేటర్లపై తిరగబడుతున్న జనం
- దోచుకోవడం.. దాచుకోవడమేనా అంటూ నిలదీత

వరంగల్ వాయిస్, వరంగల్ : బాహర్ శేర్వాణి..అందర్ పరేషాణి అన్నట్లుగా వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిస్థితి ఉందని పలువురు ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. నగరంలో లెక్కకు మించి సమస్యలు గుట్టల్లా పేరుకుపోతున్నా వాటి గురించి స్పందించేవారే కరువయ్యారంటూ మండిపడుతున్నారు. గతంలో ఇంత అధ్వానంగా ఏ పాలకవర్గం పనిచేయలదంటున్నారు. నగరంలో సమస్యలే లేనట్లు నిన్న జరిగిన కౌన్సిల్ సమావేశం ఎజెండా రూపొందించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సమస్యలపై మేయర్ కు అవగాహన లేనందునే ఈ సమస్య ఉత్పన్నమవుతుందంటున్నారు. ఆమె పదవులకోసం పాకులాడడం..హైదరాబాద్ లో కేసీఆర్, కేటీఆర్ చుట్టూ తిరగడం తప్ప ప్రజల సమస్యలపై ఏ నాడు స్పందించింది లేదంటూ ఆరోపిస్తున్నారు. మేయర్ సుధారాణి ఆధ్వర్యంలో పాలకవర్గం కొలువు దీరిన తర్వాతే సమస్యలకు పాతర పెట్టారంటూ విపక్ష నేతలే బాహాటంగా విమర్శిస్తున్నారు. బీఆర్ ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమంటున్నారు.

ఎజెండాకు అంశాలే కరువు..

గత పాలక వర్గాలు స్థానిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసేవారు. కౌన్సిల్ సమావేశానికి వారం రోజుల ముందే కార్పొరేటర్లందరికీ సమాచారం అందించి ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యలను సూచించాలని పేర్కొనేవారు. వారు అందజేసిన సమస్యల్లో ముఖ్యమైనవి ఎజెండాలో చేర్చి వాటిపై సుధీర్ఘంగా చర్చించేవారు. వాటీ పరిష్కార మార్గాలు అన్వేషించేవారు. ఈ పాలకవర్గం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది. అసలు కార్పొరేటర్లను పరిగణలోకే తీసుకోవడంలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎవరైనా సమస్యలపై కౌన్సిల్ సమావేశంలో చర్చకు పెడితే వారిపై బీఆర్ ఎస్ నేతలు మూకుమ్మడి దాడి చేసినంత పని చేసి అసలు ప్రశ్నలే కౌన్సిల్ లో వినిపించకుండా చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

సిగ్గు పడేలా ఎజెండా..

మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన నిన్న జరిగిన కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టిన ఎజెండా అంశాలను చూస్తే ఎవరైనా సిగ్గుపడతారంటూ విపక్ష నేతలు సైతం విమర్శిస్తున్నారు. మూడు ఎజెండా అంశాలతోపాటు ఒక సప్లమెంటరీ ఎజెండాను కౌన్సిల్ ఆమోదానికి పెట్టారు. అందులో ప్రజారోగ్య కార్మికుడు ఎర్ర స్వామి విధులు నిర్వహిస్తూ మరణించడంతో వారి కుటుంబ పోషణకు మున్సిపల్ సాధారణ నిధుల నుంచి రూ. 1.50లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించేలా కౌన్సిల్ ఆమోదం కోసం మొదటి ఎజెండా అంశంగా చేర్చారు. రెండో ప్రాధాన్యత అంశంగా ప్రజారోగ్య కార్మికుడు మైదం జనార్ధన్ మృతి చెందడంతో వారి కుటుంబానికి ఎక్స్ గ్రేషియా, మూడో ప్రాధాన్యత అంశంగా అర్బన్ మలేరియా కార్మికుడు ఎర్ర రాజు మృతితో వారి కుటుంబానికి కూడా రూ. 150లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించేలా కౌన్సిల్ ఆమోదం కోసం ప్రవేశపెట్టారు. ఈ మూడు అంశాలను ఎవరూ వ్యతిరేకించరని తెలిసినా ఎజెండా అంశాలుగా వాటిని చేర్చడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ప్రజారోగ్య కార్మికుడు మృతి చెందితే వారి స్థానంలో కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించడంతోపాటు ఎక్స్ గ్రేషియా చెల్లించే వారని, నేడు కేవలం ఎక్స్ గ్రేషియా చెల్లించి చేతులు దులుపుకున్నారని విమర్శిస్తున్నారు.

అటకెక్కిన అభివృద్ధి..

గ్రేటర్ వరంగల్ పరిధిలో అభివృద్ధి అటకెక్కిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. డివిజన్లలో పేరుకుపోయిన సమస్యలపై స్పందించే వారే కరువయ్యారని స్థానిక కార్పొరేటర్లు బాహాటంగా విమర్శిస్తున్నారు. నగరంలో రహదారులు అధ్వానంగా మారి నిత్యం ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నా గ్రేటర్ పాలకవర్గం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారంటున్నారు. నగరంలో ఎక్కడ చూసినా తాగునీటి పైప్ లైన్ల లీకేజీలు లెక్కకు మించి ఉన్నప్పటికీ వాటి పరిష్కారం దిశగా అడుగులు వేయడం లేదని విమర్శిస్తున్నారు. కొట్ల రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ వారి పనితీరును ఎక్కిరిస్తున్నాయి. నగర ప్రజలకు ప్రతి రోజు తాగునీటిని అందిస్తామంటూ గొప్పగా ప్రకటనలు చేసిన పాలకవర్గం రోజు విడిచి రోజు నీటి సరఫరా చేసేందుకు కూడా నోచుకోలేదని స్థానికులు బాహాటంగా ఆరోపిస్తున్నారు. కోతులు, కుక్కల బెడద తీర్చేవారే కరువయ్యారు. మురుగు కాలువలు వ్యర్థాలతో నిండుకుంటున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. ఇలా చెప్పుకుంటూ పోతే రామ కోటి మాదిరిగా నగరంలోని సమస్యలను చెప్పవచ్చుంటున్నారు.

గుణపాఠం తప్పదు..

గ్రేటర్ పాలకవర్గం పద్ధతి మార్చుకోకపోతే గుణపాఠం తప్పదంటూ నగర ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే పలు డివిజన్లలో కార్పొరేటర్లపై తిరుగుబాటు మొదలైందంటున్నారు. స్థానిక సమస్యలను పరిష్కరించని కార్పొరేటర్లు ఉండి ప్రయోజనం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ప్రజల అవసరాలను తీర్చడం సాధ్యం కాకుంటే తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఉత్సవ విగ్రహాలుగా ఉంటూ దోచుకోవడం.. దాచుకోవడమే తమ వృత్తిగా మార్చుకున్నవారు ఇకనైనా ప్రజా పాలనకు అంకిత భావంతో కృషి చేయాలని కోరుతున్నారు.

ఘనంగా 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సదస్సు

వరంగల్ వాయిస్, కేయూ : కాకతీయ విశ్వవిద్యాలయం చరిత్ర, టూరిజం విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సదస్సు గురువారం కేయూలో ఘనంగా నిర్వహించారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ అధ్యక్షత నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఢిల్లీ విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం విశ్రాంతి ఆచార్యులు డాక్టర్ మృదుల ముఖర్జీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గౌరవ అతిథిగా ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ జనరల్ ప్రెసిడెంట్ ఆచార్య ఆదిత్య ముఖర్జీ, ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ కార్యదర్శి ఆచార్య నదీమ్ రిజ్వి, కేయూ రిజిస్టర్ ఆచార్య శ్రీనివాసరావు, ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ లోకల్ సెక్రెటరీ ఆచార్య టి.మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృదుల ముఖర్జీ మాట్లాడుతూ భారతదేశ ఉత్కృష్ట చరిత్రను పరిరక్షించాల్సిన గురుతల బాధ్యత చరిత్రకారులపై ఉందన్నారు.ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ జనరల్ ప్రెసిడెంట్ ఆచార్య ఆదిత్య ముఖర్జీ మాట్లాడుతూ భారతదేశం అనే భావానికి నేడు ముప్పు పొంచి ఉందని, చరిత్రలోని క్రమశిక్షణను గుర్తించలేనంతగా తుంగలో తొక్కుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనకపోవడమే కాకుండా అందుకు సహకరించిన మత, మతతత్వ శక్తులు భారత్ ఆలోచనను ధ్వంసం చేసేందుకు ఆయుధాలు సృష్టిస్తున్నాయని ఆరోపించారు. నెహ్రూను నేడు మతతత్వ శక్తులు కఠోరంగా చూపించాయని, అన్ని రకాల దుర్వినియోగాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ విభజన సమస్యలు, పాకిస్థాన్ సమస్య, చైనా సమస్య, భారత వ్యవసాయ సంక్షోభం, కాశ్మీర్ సమస్య, విద్యా వ్యవస్థలో సంక్షోభం, పేదరికంతోపాటు మతపరమైన ధ్రువణతలు పెరుగుతున్నాయన్నారు. నెహ్రూ గురించి అసత్యాలు ప్రచారం చేయడమే కాకుండా, భారతీయ ప్రజల మనస్సుల నుంచి అతని జ్ఞాపకశక్తిని చెరిపేయడం కూడా చేస్తున్నారన్నారు. ఆధునిక భారతదేశ నిర్మాణానికి నెహ్రూ యొక్క వాస్తవిక సహకారాన్ని వివరించారు.

WARANGAL-506009, TELANGANA
INDIAN HISTORY CONGRESS

సభాధ్యక్షత వహించిన కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ తాటికొండ రమేష్ మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథంతో చరిత్రను అధ్యయనం చేయాలన్నారు. చరిత్ర వర్తమానం నుంచి భవిష్యత్ తరాలకు అందించే గురుదర బాధ్యతను చరిత్రకారులే నిర్వర్తిస్తున్నారని చెప్పారు. దేశ సంస్కృతిలో అభివృద్ధిలో చరిత్ర గణనీయమైన పోషిస్తుందని చెప్పారు ప్రత్యామ్నాయ పద్ధతుల్లో భావనలతో చెప్పే విషయంలో జాగ్రత్తతో ఉండాలన్నారు. తెలంగాణ ఎంతో గొప్ప చరిత్ర కలిగి అందులోనూ ఉద్యమ చరిత్రను కలిగి ఉందన్నారు. వెయ్యేళ్ల కిందటే సమ్మక్క ఆ తర్వాత కొమరం భీమ్ తెలంగాణ సాయుధ పోరాట సమయంలో ఐలమ్మ చూపిన సాహసోపేతమైన ఉద్యమం ఉందన్నారు. భారత చరిత్ర 82వ కాంగ్రెస్ స్థానిక కార్యదర్శి ఆచార్య తాళ్లపల్లి మనోహర్ మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుంచి 1063 పరిశోధనా పత్రాలను చరిత్రకారులు పరిశోధకులు సమర్పిస్తున్నారని వెల్లడించారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో 1993 తర్వాత రెండోసారి ఈ సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్టర్ ఆచార్య టి శ్రీనివాసరావు మాట్లాడుతూ సదస్సులకు కాకతీయ విశ్వవిద్యాలయం ఎప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. మూడు రోజులపాటు జరిగే సదస్సులో చరిత్ర సదస్సులో దేశానికి ఉన్నతమైన సందేశాన్ని అందించాలని పేర్కొన్నారు. జాతీయ భారత జాతీయ కాంగ్రెస్ ప్రారంభ సదస్సులో గత సదస్సులో పరిశోధన పత్రాలు సమర్పించిన పలువురికి ప్రశంస పత్రాలు నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఒడిస్సాకు చెందిన దివంగత ప్రసన్న కుమార్ బిస్వాల్ జ్ఞాపకంగా ఆయన సతీమణి భారత చరిత్ర కాంగ్రెస్ పేరున లక్ష రూపాయల విరాళం ఇచ్చారు. వేదికపై కార్యదర్శి ఎస్.కె ఎస్ ఏ నదీమ్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ గోపాల్ రెడ్డి, సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ మురళి మనోహర్, ప్రొఫెసర్ బన్న ఐలయ్య, దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలనుంచి విచ్చేసిన వెయ్యి మంది పరిశోధకులు, చరిత్రకారులు, విద్యాలయంలోని అన్ని విభాగాల అధిపతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం 6 గంటలకు ఆడిటోరియంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్.. జాతీయ సదస్సుకు మన నేతలు

వరంగల్ వాయిస్, వరంగల్ : ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కోల్ కత్తలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సమావేశాలకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో గురువారం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో 33 జిల్లాలకు చెందిన అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్, కార్యదర్శి వేణుగోపాల్, రాష్ట్ర కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, జిల్లా ఉపాధ్యక్షులు గద్దల రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఎస్ విధానం రద్దు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యూలరైజేషన్, ఉద్యోగుల ఆదాయ పన్ను పరిధి పెంపు, ప్రైవేటైజేషన్ విధానం రద్దు చేయాలని కోరుతూ ఈ సమావేశంలో తీర్మానం చేశారు. ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ సురేష్ లంబా, సెక్రటరీ జనరల్ శ్రీకుమార్ పాల్గొని రాబోవు రోజుల్లో ఏఐఎస్ జీఎఫ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరిగే కార్యక్రమంలో రాష్ట్రం ప్రాధాన్యం పెరిగిందన్నారు. ఈ సమావేశంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బూరుగు రవి, దశరథ్, జనగామ జిల్లా అధ్యక్షులు కాజా షరీఫ్, కార్యదర్శి శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వద్దే బోయిన శ్రీనివాస్, ములుగు అధ్యక్షులు జ్యానేశ్వర్, కార్యదర్శి రాజు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్, కస్తూరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కోశాధికారి రమినేని శ్రీనివాస్, నాయకులు హరి, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రజాపాలనను కట్టుదిట్టంగా నిర్వహించాలి

ఎస్పీ కిరణ్ ఖరే

వరంగల్ వాయిస్, భూపాలపల్లి : నేటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలనకు సంబంధించి పోలీస్ బందోబస్తు, ప్రజా పాలన నిర్వహణ తీరును జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే గురువారం పరిశీలించారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ, రాంనగర్ మున్సిపల్ వార్డుల్లో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ఎస్పీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా అర్హులైన ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కిరణ్ ఖరే కోరారు.

ఎన్‌హెచ్‌ఆర్సీ జిల్లా ఉపాధ్యక్షుడిగా స్వామి యాదవ్

వరంగల్ వాయిస్, కాటారం: జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ఆర్సీ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా స్వామియాదవ్ ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య నియామక పత్రం అందజేశారు. కాటారం మండలం దామెరకుంటకు చెందిన ఆత్మకూరి స్వామి యాదవ్ ను నియమించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. 2024 మార్చి 31వరకు ఈ పదవీలో స్వామి యాదవ్ కొనసాగుతారు.

ఎన్‌హెచ్‌ఆర్సీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా సునీల్ కుమార్

వరంగల్ వాయిస్, హనుమకొండ : హనుమకొండ జిల్లా, జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షుడిగా చంద్రగిరి సునిల్ కుమార్ ను, నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఎన్ హెచ్ ఆర్ సీ సంస్థ అవినీతి అక్రమాలపై రాజీలేని పోరాటం, లీగల్ ప్రొసీజర్ తో మానవ హక్కుల ఉల్లంఘనను నిరోధించడానికి నిస్వార్ధంగా పని చేస్తుందన్నారు. తదనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సునిల్ కుమార్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో తమకు ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్ హెచ్ ఆర్ సీ సంస్థలో సభ్యుడిగా పేద ప్రజల పక్షాన ముందుండి, రాష్ట్ర అధ్యక్షుడికి ఎల్లవేళలా సహకరిస్తూ సంస్థ నియమ నిబంధనలకు లోబడి పని చేస్తామన్నారు. త్వరలోనే హనుమకొండ జిల్లాలో మండల కమిటీలు పూర్తి చేసి జిల్లా అంతటా పేద ప్రజల కష్టాలకు సహాయం చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు.

సఖి సెంటర్‌ను సందర్శించిన ఎస్పీ కిరణ్

వరంగల్ వాయిస్, భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ని సఖి సెంటర్ ని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ కారే సందర్శించారు. బాధిత మహిళలకు సఖి సెంటర్ అందిస్తున్న సేవలను గూర్చి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రిని అడిగి తెలుసుకున్నారు.గత రెండు రోజులుగా షెల్టర్ లో ఉంటున్న బాధిత మహిళను పలకరించి ఆమె సమస్యను అడిగి తెలుసుకుని తన సమస్యను త్వరగా పూర్తిచేయాలని సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి కి సూచించారు. బాధిత మహిళల సమస్యలను పరిష్కరించడం కోసం సఖి సెంటర్ కి మా సహాయం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. అనంతరం సఖి పోస్టర్ని ఆవిష్కరించి, బాధిత మహిళలకు సఖి సెంటర్ అందిస్తున్న సేవలను గూర్చి సఖి సిబ్బందిని అభినందించారు.

కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి

వరంగల్ వాయిస్, రేగొండ : కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యమైందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని భూపాలపల్లి పరకాల ప్రధాన చౌరస్తా వద్ద ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం కోసం పార్టీలో ఎందరో మహానుభావులు శ్రమించారని, గాంధీ నెహ్రూ నాయకత్వంలో దేశవ్యాప్త ఉద్యమాలు నిర్వహించి ఆంగ్లేయులను తరిమి కొట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. దేశంలో 49ఏళ్ల అధికారంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందించిందని ప్రజలకు వివరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతోమంది ఆత్మబలిదానాలు చేసుకుంటుండగా తల్లుల కడుపుకోతను చూడలేక తల్లి సోనియమ్మ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. నేటి నుంచి జనవరి 6వరకు గ్రామాలలో ప్రజల వద్దకే ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించి అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుటోజు కిష్టయ్య, మేకల భిక్షపతి, జయరాపు సురేష్, రేగొండ ఉప సర్పంచ్ పోరం మండల అధ్యక్షుడు గండి తిరుపతి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి తిరుపతి, ఓబీసీ మండల అధ్యక్షుడు పొనుగోటి వీరబ్రహ్మం, బీసీ నాయకులు బొల్లపెల్లి చంద్రమౌళి గౌడ్, ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు సిలువేరు సాంబయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలేపాక సాంబయ్య, రెంటాల సదయ్య, ఎడ్ల మల్లారెడ్డి, సత్తన్న యువసేన జిల్లా నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి, అన్నరాపు వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ బండి సాయిలి గౌడ్, మాజీ సర్పంచ్ లు నాంసాని రాంబాబు, క్యాతం సదయ్య, బోజ్జం రవి , ఓంప్రకాష్, యూత్ నాయకులు తరుణ్, ఎడెల్లి సాజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఎన్నికలలో ఏఐటీయూసీని గెలిపించిన కార్మికులు

తాటిపాముల వెంకట్రాములు

వరంగల్ వాయిస్, వరంగల్ : ఆరు జిల్లాలలోని 11కేంద్రాలలో బుధవారం జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో ఏఐటీయూసీ సంఘానికి ఓటు వేసి గెలిపించిన కార్మికులకు ఉద్యోగులకు భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు విప్లవ జేజేలు తెలిపారు. గత రెండేళ్లుగా సర్కారు సంఘం కుట్రలతో వాయిదా పడుతూ ఎట్టకేలకు కోర్టు ఆదేశాలతో నిర్వహించిన ఎన్నికలలో ఏఐటీయూసీ రాష్ట్ర స్థాయి గుర్తింపు సంఘంగా విజయకేతనం ఎగరేయడం సింగరేణి కార్మికోద్యమ చరిత్రలో మైలురాయి వంటిదన్నారు. పాలక పార్టీలకు అనుబంధంగా ఉన్న సంఘాలు మద్యాన్ని ఏరులుగా పారించి, నోట్ల పంపిణీతో పాటు అనేక రకాల ప్రలోభాలకు గురిచేసినప్పటికీ ఎంతో చైతన్యవంతమైన సింగరేణి కార్మిక వర్గం తమ ఓటు ఆయుధంతో కార్మిక ద్రోహులకు గుణపాఠం చెప్పిందన్నారు. సింగరేణిలో ఏడు సార్లు ఎన్నికలు జరిగితే ఒకసారి ఐఎన్ టీయూసీ, రెండు సార్లు టీబీజీకేఎస్ గెలిస్తే, నాలుగు సార్లు ఎర్ర జెండా యూనియన్ ఏఐటీయూసీ గెలిచిందన్నారు. సింగరేణి పరిరక్షణ, కార్మిక హక్కుల ప్రయోజనాల సాధన కోసం అమరవీరులందించిన స్ఫూర్తితో నిరంతరం కృషి చేస్తున్న ఏఐటీయూసీ అనుబంధ సంస్థ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కు ఓటు వేసి గెలిపించిన కార్మికులకు, విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలకు, నాయకులకు వెంకట్రాములు అభినందనలు తెలియజేశారు.

ప్యాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ

వరంగల్ వాయిస్, హనుమకొండ : స్థానిక సాయిబాబా మందిరంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, ధార్మిక, సేవా కార్యక్రమాలు అభినందనీయమని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే హోదాలో మొదటిసారిగా మందిరానికి విచ్చేసిన ఆయనకు పూజారులు శ్రీ కిషోర్ శర్మ, మణిశర్మ, ఆలయ చైర్మన్, మతుకుమల్లి హరగొపాల్ శర్మ, ధర్మకర్తలు శ్రీ వేయిగళ్ళ రమేష్ డాక్టర్ పూస సురేష్ కుమార్, నిమ్మల శ్రీనివాస్, ఆలయ సిబ్బంది, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలు నిర్వహించిన ఆయనకు ప్రసాదాలు అందజేశారు. చైర్మన్ మతుకు మల్లి హరగోపాల్ బాబా శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మందిర విశేషాలతో ముద్రించిన 2024 పాకెట్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు నిమ్మల శ్రీనివాస్, వెయ్యి గండ్ల రమేష్, డాక్టర్ పూస సురేష్ కుమార్ పూజారులు కిషోర్ శర్మ మణిశర్మలతో పాటు బార్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి, 10వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకన్న, 35వ డివిజన్ ప్రెసిడెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పదో డివిజన్ కార్పొరేటర్ శ్రీ తోట వెంకన్న, 30వ డివిజన్ రమేష్ నీలారపు అశోక్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

వరంగల్ వాయిస్, ములుగు : ప్రజా పాలన అభయ హస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల సమర్పణపై ఆందోళన వద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం తాడ్వాయి మండలంలోని వెంగలపూర్ గ్రామ పంచాయితీలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, నేటి నుంచి జనవరి 6వరకు వారం రోజుల పాటు దరఖాస్తుల స్వీకరించబడునని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గడప గడపకు వెళ్లి దరఖాస్తు ఫారాలు అందజేయడం జరుగుతుందని, స్వీకరణ ఉండదని, గ్రామాల్లో ఏర్పాటుచేసిన కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించి, రశీదు పొందాలని పేర్కొన్నారు. రేషన్ కార్డు ఉంటేనే దరఖాస్తు చేయాలి అనే నిబంధన లేదు, ఆధార్ కార్డ్ జిరాక్స్ ద్వారా కూడా అప్లయ్ చేసుకోవచ్చు, వదంతులు నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. అందజేసే ప్రతి దరఖాస్తు ను స్వీకరిస్తామని ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు రశీదు, దరఖాస్తు నంబర్ భద్రపరచుకోవాలని తెలిపారు. ప్రస్తుతం గ్రామాలలో లేని వారికోసం ప్రతి నాగులు నెలలకు ఒకసారి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని, ఎవరూ అధైర్యపడవద్దన్నారు. ప్రజల నుంచి తీసుకున్న దరఖాస్తులను అధికారులు జాగ్రతగా భద్రపరచాలని అధికారులకు సూచించారు. నిరక్షరాస్యులకు అధికారులే దరఖాస్తు ఫారం నింపాలని , రేషన్ కార్డులు లేనివారి కోసం ప్రత్యేక కౌటర్స్ ఏర్పాటు చేసి దరఖాస్తులు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డీఎంఅండ్ హెచ్ ఓ డా.అప్పయ్య, విద్యుత్ శాఖ డీఈ నాగేశ్వరరావు, కార్యదర్శి నర్మద, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనతో లబ్ధిదారులకు ఆర్థిక చేయూత

పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి

వరంగల్ వాయిస్, తొర్రూరు : అభయహస్తం ఆరు గ్యారంటీలతో ప్రగతి పథం సకల జనహితం కానుందని, అర్హులైన పేదవారికి ఆర్థిక చేయూతకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పాలకుర్తి శాసనసభ సభ్యురాలు మామిడాల యశశ్విని రెడ్డి తొర్రూరు మండలంలోని పత్తేపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమానికి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి సందేశాన్ని తెలియజేస్తూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. మనది ప్రజా ప్రభుత్వమని, అసలైన అర్హులకు 6 గ్యారంటీలను ఖచ్చితంగా వర్తింప చేస్తామన్నారు. డిసెంబర్ 28 నుంచి 2024 జనవరి 6 వరకు ప్రజాపాలనతో అభయ హస్తం గ్యారంటీలకు దరఖాస్తుల స్వీకరణ ప్రతి గ్రామంలో,వార్డుల్లో నిర్వహించబడుతుందన్నారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, అభయ హస్తం లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు ఒకటే దరఖాస్తులో అన్ని నింపాల్సి ఉంటుందని, అవసరమగు జిరాక్స్ కాపీలను వెంట జత చేయాలని, అధికారులకు మధ్య దళారులకు ఎవరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని, దరఖాస్తును కూడా ప్రభుత్వమే అందిస్తుందని, ప్రభుత్వం మంజూరు చేసే సంక్షేమ పథకాలకు ఎవ్వరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని, మిమ్మల్ని అడిగితే, ఇబ్బందులకు గురి చేస్తే నేరుగా ఫిర్యాదు చేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 20రోజులలోనే రెండు పథకాలను విజయవంతంగా అమలు చేసుకుంటున్నామని, మిగతా పథకాలను 100రోజుల్లో అమలు చేస్తామని పార్టీలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపడతామన్నారు. ప్రభుత్వ పథకాలు దుర్వినియోగం కాకుండా అధికారులు బాధ్యతాయుతంగా తమ కర్తవ్యాలను నిర్వర్తించాలని కోరారు. లబ్ధిదారుల దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించాలని, అర్హులైన పేదలకు ఆరు గ్యారెంటీలను వర్తింప చేయాలని, పెండింగ్ లో ఉన్న పనులను అన్నిటిని సకాలంలో పూర్తి చేస్తామన్నారు. ఆరు గ్యారంటీల సంక్షేమ ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. అనంతరం కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు, చెక్కులను అందజేసి, ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దరఖాస్తుల స్వీకరణ స్టాల్స్ ను ఎమ్మెల్యే రిబ్బన కట్ చేసి ప్రారంభించి దరఖాస్తుదారుల నుంచి ఫారాలను స్వయంగా స్వీకరించారు. పాఠశాల తరగతి గదిలోకి వెళ్లి చిన్నారులతో కాసేపు ముచ్చటించి రోజు క్రమం తప్పకుండా బడికి రావాలని మంచిగా విద్యభ్యాసన చేయాలని వారితో సమానంగా బెంచ్ పై కూర్చునారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సోమలక్ష్మి, ఎంపీపీ చిన్న అంజయ్య, జడ్పీటీసీ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు షేక్ అంకుష్, డీసీఓ ఖుర్షిద్, ఎంపీడీవో కుమార్, డీఈ మధుసూదన్, మెడికల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

వరంగల్ వాయిస్, న్యూశాయంపేట : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన అభయ హస్తం కార్యక్రమాన్ని గురువారం న్యూ శాయంపేట 31వ డివిజన్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తుల సేకరణ కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజు మాట్లాడుతూ ఈ ప్రజాపాలన కార్యక్రమాన్ని నేటి నుంచి జనవరి 6 వరకు జరుగుతుందని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. డివిజన్ లో ప్రతి ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ ఫలాలు అందేలా చూస్తానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ మహేష్, ఆర్ఐ రజని, ఏఈ మేనకా, మున్సిపల్ జవాన్ ఇంద్రసేన, రాజేష్, ఆర్పీలు, అంగన్వాడీ టీచర్స్, మున్సిపల్ సిబ్బంది, ఎలక్ట్రికల్ సిబ్బంది, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా పాలనతో అర్హులకు మేలు కలగాలి

వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రారంభోత్సవం సందర్భంగా 37వ డివిజన్ పరిధిలో పడమర కోట ఎస్టీ వాడ ప్రైమరీ స్కూల్ లో కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్, వివిధ విభాగాల అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కార్పొరేటర్ సువర్ణ సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఆరు గ్యారెంటీల అమలుకు అర్హులు అందరు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు పున్నంచందర్, రమేష్, వివిధ విభాగాల అధికారులు, ఆర్పీలు, జవాన్లు, మున్సిపల్ సిబ్బందితో పాటు స్థానిక నాయకులు ఎండీ ఉల్ ఫత్, మోహిజ్, సతీష్, ఏలీయా, సారంగపాణి, మద్దెల శ్రీనివాస్, గౌస్, అరుణ, యాదగిరి, అదిల్, రాజు, రవి, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్‌లో..

వరంగల్ వాయిస్, డోర్నకల్ : కాంగ్రెస్ పార్టీ ఉద్భవించి 138 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డోర్నకల్ మండలంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు జగదీష్, చిల్కోడు సర్పంచ్ రాయల వెంకట బాబు, మున్సిపల్ ఇంచార్జి ఎల్లావుల హరికృష్ణ, మైనార్టీ నాయకులు ఖాదర్ బాబా, మాద శీను, శీలం శ్రీనివాస్ జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యం లౌకిక పార్టీ, అనేక మహావీరుల త్యాగ పలితమే కాంగ్రెస్ పార్టీ అన్నారు. జాతిపిత గాంధీ అహింస పద్దతిలో విప్లవ యోధుడు సుభాస్ చంద్ర బోస్, ఉక్కుమనిషి పటేల్, ఇందిరా గాంధీ, లాంటి మహానుభావులు ఏలిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు సుభిక్ష పాలన అందుతుందన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన అభయహస్తం గ్యారంటీల అమలులో భాగంగా ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలు డిసెంబర్ 28నుంచి జనవరి 6 వరకు తీసుకుంటున్న నేపథ్యంలో గ్రామాల్లో దరఖాస్తులు అందజేసి కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికి మేలు జరుగుతుందని ఎవరు అధైర్యపడొద్దని సూచనలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తున్నామని ఇవ్వని వాటిని కూడా దృష్టి పెట్టి వాటిని కూడా తీర్చుతామన్నారు. పార్టీ కార్యకర్తలు ఇదే తరహా ఉత్సాహంలో ముందుకెళ్లి రానున్న రోజుల్లో జరగబోయే అన్ని ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీని విజయం వైపు దూసుకెళ్లాల చేయాలన్నారు. కార్యక్రమంలో నాని యాదవ్, మహేష్, గంట ప్రవీణ్, యకేష్, శంకర్, రాంకోటేష్, శివ, నరేష్, నాగరాజ్, నరేష్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వరంగల్ వాయిస్, వరంగల్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ లో ఇప్లాస్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎలగొండ ప్రవీణ్ ఆధ్వర్యంలో గొర్రెకుంటలో క్రీ.శే.గుడిపాక దాస్ ప్రైమ్ కుమార్ కుటుంబానికి బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెకుంట బీఆర్ఎస్ అధ్యక్షుడు లవ్ రాజ్ ల్యాదెల్ల, ఉపాధ్యక్షుడు ల్యాదళ్ల నవీన్, సమన్వయ కమిటీ సభ్యులు మిద్దెపాక విజయ్, ల్యాదెల్ల ఇమ్మన్యూలు, గుడిపాక సుధాకర్, కోట ప్రవీణ్, గుడిపాక అజయ్, బెజ్జంకి జార్జ్, ఇంద మనోజ్, ల్యాదెల్ల రవి మొదలగు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

వరంగల్ వాయిస్, మహాదేవపూర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో గురువారం పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపీపీ రాణి బాయి, పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, మైనార్టీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అస్రార్ ఖురేషి, మండల అధికార ప్రతినిధి శివరాజు, కాళేశ్వర దేవస్థాన డైరెక్టర్ పద్మ, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ముక్తేష్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ సోహైల్, సీనియర్ నాయకులు నాగరాజు, రవిచందర్, చాంద్, మేహరాజ్, కృష్ణమూర్తి, వంశీ, గట్టయ్య, అక్తర్, కలీం తదితరులు పాల్గొన్నారు.

శాయంపేటలో..

వరంగల్ వాయిస్, శాయంపేట : కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెండా ఆవిష్కరణ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అనేక పోరాటాలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని స్వాతంత్రం అనంతరం కూడా దేశంలోని బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంస్కరణలు తీసుకువచ్చిందనారు. మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పేదల కోసం ఆరు గ్యారెంటీలను తీసుకువచ్చిందని, అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశ సార్వభౌమాధికారాన్ని పెంపొందించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, రాష్ట్రంలో వలె దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావలసిన ఆవశ్యకత ఉందని, ఆ దిశగా రాబోయే ఎలక్షన్లలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద కొడెపాక సర్పంచ్ అబ్బు ప్రకాశ్ రెడ్డి, ఎంపీటీసీ గజ్జి ఐలయ్య, కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి చిందం రవి, నిమ్మల రమేష్, మామిడిపల్లి సాంబయ్య, నాగేశ్వరరావు, హైదర్, రఫీ, శాయంపేట గ్రామ శాఖ అధ్యక్షు ప్రధాన కార్యదర్శి రవిపాల్, రాజు, భాషని మార్కండేయ, రజనీకాంత్, ఐఎన్టీయూసీ మండల అధ్యక్షుడు మారేపల్లి రాజేందర్, ఉపాధ్యక్షుడు మారపల్లి కట్టయ్య, చిట్టి రెడ్డి జంగారెడ్డి, వైనాల కుమారస్వామి, మోర శ్రీను, భాషని శంకర్, శ్రీనివాస్, మామిడి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

పలివెల్పులలో..

వరంగల్ వాయిస్, హనుమకొండ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలోని 1వ డివిజన్ పలివెల్పుల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజాపాలన అభయ హస్తం ఆరు గ్యారెంటీ ల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని గురువారం వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి వారికి అన్ని విధాలుగా సలహాలు సూచనలు ఇస్తూ దరఖాస్తులు స్వీకరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

శ్రీ మల్లికార్జున రూరల్ మార్ట్ ప్రారంభం

వరంగల్ వాయిస్, రఘునాథ్ పల్లి : నవభారతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున రూరల్ మార్ట్ ను ముఖ్య అతిథి నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్, ముఖ్య అతిథి ఎంపీపీ వరలక్ష్మీ, జడ్పీటీసీ అజయ్, ఎంపీటీసీ ఉష, ఏడీఆర్డీఓ నూరోద్దీన్ గురువారం ప్రారంభించారు. ఈ మార్ట్ మహిళ సంఘ సభ్యులు తయారు చేసిన వస్తువులు మార్కెట్ చేయుటకు ఏర్పాటు చేయడం జరిగిందని నాబార్డ్ డీడీఎం తెలియజేశారు. మహిళ సంఘాల సభ్యులు ఉత్పత్తి వైపు పయనించాలని తెలియజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలోని రాణిస్తున్నారని, రాబోయే కాలంలో మహిళలు పెద్ద ఎత్తున గృహ అసరమైన వస్తువులు తయారు చేసి ఈ మార్ట్ ద్వారా అమ్మాలని ఆకాంక్షించారు. అందుకు గాను మండలంలో ఒక్క ప్యాకింగ్ బ్రాండింగ్, యూనిట్స్ ను ఏర్పాటు చేయుటకు నాబార్డ్ వారు సహకరించాలని కోరారు. జడ్పీటీసీ అజయ్ మాట్లాడుతూ మహిళ సంఘ సభ్యులు అన్ని రంగాలలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం రాజేంద్రప్రసాద్, డీపీఎం చంద్రశేఖర్, ఏపీఎం సారయ్య, ఎంఎస్ అధ్యక్షులు ఎం. లక్ష్మీ, కార్యదర్శి పి.యశోద, కోశాధికారి స్వర్ణలత, సీసీలు ఎం.రీనావతి, ఎం.ఎల్లస్వామి, ఎస్.సంపత్, ఎం.జంపయ్య, జి.భాగ్యలక్ష్మి, పి.ఉమాదేవి, ఎం.సరోజన, ఎంఎస్ఏ శివారెడ్డి, వీవోఏలు, సంఘాలు సభ్యులు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

వరంగల్ వాయిస్, రఘునాథపల్లి : మండలంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద 139 వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కొల్ల రవి గౌడ్ , కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను నేటి నుంచి ప్రజాపాలనలో మూడు గ్రామాలలో రఘునాథపల్లి, కంచనపల్లి , నిడిగొండలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మేకల వరలక్ష్మి , ఎంపీటీసీలు పేర్ని ఉష, అల్లిబిల్లి కృష్ణ, గుగ్గులోతు కొమురెల్లి, సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, గాదె మహేందర్ రెడ్డి, పేర్ని రవి కురుమ, కంసాని మధుసూదన్ రెడ్డి, నీలం యువరాజ్, జీడికంటే రాజ్ కుమార్, మేడిపల్లి వెంకటేష్ , కడారి రవి , కడారి చిన్న నాగేష్ , రంగు రాజు , సాగ శ్రీనివాస్ , కాదునూరి యాదగిరి, గాలయ్య , మహమ్మద్ యాకూబ్ , అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు . గ్రామాలలో అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు .

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..

వరంగల్ వాయిస్, హనుమకొండ : హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఒక సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ అని తెలిపారు. దేశ వ్యాప్తంగా ఎంతోమంది గొప్ప నాయకులను తయారు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనయాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి బడుగుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచినా పార్టీ కాంగ్రెస్ పార్టీ అని దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల త్యాగాలను ఈ దేశ ప్రజలు ఎప్పుడు మరువరని గుర్తు చేశారు. దేశ ప్రజలు ఉన్నంత కాలం కాంగ్రెస్ పార్టీ మనుగడ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దొమ్మాటి సాంబయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, పోతుల శ్రీమాన్, మాజీ కార్పొరేటర్లు నసీం జాహన్, టీపీసీసీ కార్యదర్శి బిన్నీ లక్ష్మణ్, టీపీసీసీ ఓబీసీ డిపార్టుమెంటు కార్యదర్శి పులి రాజు, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీఉల్లా బేగ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బొమ్మతి విక్రం, మైనారిటీ నాయకులూ రహీమున్నిసా బేగం, ఏంవీ రాజు, బంక సంపత్, నాయిని లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ ఆక్ట్, ట్రిబ్యునల్ బెంచ్‌పై అవగాహన

వరంగల్ వాయిస్, హనుమకొండ : సీనియర్ సిటిజన్ ఫోరం హనుమకొండ ఆధ్వర్యంలో హనుమకొండ నక్కలగుట్టలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రమౌళి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సీనియర్ సిటిజన్స్ ఆక్ట్, ట్రిబ్యునల్ బెంచ్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం 2023 వీడ్కోలు 2024 స్వాగతంగా ఆనందంగా కేక్ ను కట్ చేసి సీనియర్ సిటిజన్స్ సరదాగా పాటలు పాడి వినిపించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కు వరం ట్రిబ్యునల్ బెంచ్ అన్నారు. సీనియర్ సిటిజన్స్ కు ఏ సమస్యలు వచ్చినా ట్రిబ్యునల్ బెంచ్ కు ఫిర్యాదు చేయాలన్నారు. ట్రిబ్యునల్ బెంచ్ పట్ల ఇంకా ప్రజల్లో సరైన అవగాహన లేదని, గ్రామ స్థాయి నుంచి నగర స్థాయి వరకు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు, వృద్ధాప్యం ఎవరికి శాపంగా మారకూడదని అన్నారు. తమకు ఏ చట్టాలు ఉన్నాయో తెలుసుకొని తమ హక్కులు వినియోగించుకోవాలని సీనియర్ సిటిజన్స్ చట్టంపై డాక్టర్ అనితా రెడ్డి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, డాక్టర్ చంద్రమౌళి, దేవాచారి, ప్రొఫెసర్ విజయలక్ష్మి, సిరాజుద్దిన్, సరళ, గోపాల్ రావు, ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఉప్పరపెల్లి క్రీడాకారులు

వరంగల్ వాయిస్, వర్ధన్నపేట : మండలంలోని ఉప్పరపెల్లి గ్రామ క్రీడాకారిణిలు ఎస్.అను కావ్యాంజలి, డి.వైష్ణవిలు టీఎస్ డబ్ల్యూ ఆర్ డీసీ వరంగల్ పశ్చిమ డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసిస్తూ జాతీయస్థాయి విశ్వవిద్యాలయాల వాలీబాల్ మహిళల పోటీలలో పాల్గొనే కాకతీయ విశ్వవిద్యాలయం జట్టుకు టి.అనూష, కె.హారికలు టీఎస్ డబ్ల్యూఆర్ డీసీ సిరిసిల్ల కళాశాలలో చదువుతూ శాతవాహన విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపికయ్యారని వాలీబాల్ కోచ్ జె.రఘువీర్, ఉప్పరపెల్లి పీఈటీ బి.వీరస్వామి తెలిపారు. ఈ జాతీయ విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీలు ఈనెల 29 నుంచి 31 వరకు తిరుపతి పట్టణంలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో జరుగునని తెలిపారు. ఒకేసారి నలుగురు క్రీడాకారిణిలు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన వారిని గ్రామ సర్పంచ్ ఎ.స్రవంతి, ఉప సర్పంచ్ జి.సతీష్, ఎంపీటీసీ ఎస్.రజిత, కళాశాలల ప్రిన్సిపాల్ లు దయాకర్, పద్మజ, పీడీలు సత్య శ్రీదేవి, దేవిక, వాలీబాల్ కోచ్ లు సతీష్, సరితా దాస్, ప్రధానోపాధ్యాయుడు ఎ.వేణు, ఎస్.ఎంసీ చైర్ పర్సన్ ఎం.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు అభినందించారు.

కాంగ్రెస్ అభయ హస్తం పేదలకు వరం

శామంతుల శ్రీనివాస్

వరంగల్ వాయిస్, వరంగల్ : కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం ఫామ్ లను గురువారం శివనగర్ రామాలయం హాల్ లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజలు, దివ్యాంగులు, వితంతువులు, రేషన్ కార్డు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కొరారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు అభయ హస్తం పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో రావుల విజయరాంచందర్, పట్టూరి సుధాకర్, అంకం సత్యం, వెంకట్, కిరణ్, అంజమ్మ, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో..

వరంగల్ వాయిస్, వరంగల్ : కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా 27వ డివిజన్ లోని ఎల్వీఆర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ జెండా టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ ఈ భారత స్వాతంత్రం కోసం పాటుపడి స్వాతంత్రం తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. సోనియా గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాషాపాక సదానందం, బండి సుధాకర్, మంద శ్రీనివాస్, గుల్లపల్లి రామకృష్ణ, జస్పీర్ సింగ్, ఎర్రం కమల్, పోలేపాక విశాల్ బాబు, మార్క్ కట్కూరి అన్వేష్, ఎర్రం లక్ష్మణ్, మహిళా కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షురాలు గూడ శారద, గూడ లావణ్య, పొడిశెట్టి సరళా దేవి, ఓరుగంటి రేణుక, రామగిరి శ్రీవిద్య, విజయలక్ష్మి పాల్గొన్నారు.

కాశిబుగ్గలో..

వరంగల్ వాయిస్, కాశిబుగ్గ : నేటి నుంచి జనవరి 6 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ఆరు గ్యారెంటీ ల పథకాన్ని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 20వ డివిజన్ కు సంబంధించి బీఎన్ రావు కమిటీ హాల్ లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ పాల్గొని ప్రజా పాలన రోజువారీ దరఖాస్తులను ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు స్వీకరణ జరుగుతుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డివిజన్ ప్రెసిడెంట్ కుసుమ సతీష్ విక్రమ్, ప్రియాంక, రాధిక, బి శ్రీలత, కే శ్రీలత, రేణుక, కవిత, సునీత, మణెమ్మ, రవళి, అశోక్, తోట బాలరాజ్, జన్ను వేణు, ఎస్.కె ఫయాజ్, దేవునూర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తు కేంద్రం సందర్శన

వరంగల్ వాయిస్, వరంగల్ : నగరంలోని 42వ డివిజన్‌లోని అర్హులైన లబ్ధిదారులందరూ కూడా డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు దరఖాస్తు ఫారాలను రంగశాయిపేటలోని మహిళా స్వశక్తి భవన్ లో సమర్పించాలని 42వ డివిజన్ కార్పొరేటర్ “గుండు చందన పూర్ణచందర్”అన్నారు. గురువారం 42డివిజన్ రంగశాయిపేటలోని మహిళా స్వశక్తి భవన్‌లో ఏర్పాటుచేసిన ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాన్ని కార్పొరేటర్ “గుండు చందన పూర్ణచందర్” సందర్శించి దరఖాస్తులను అందజేస్తున్న తీరును పరిశీలించారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

వరంగల్ వాయిస్, హనుమకొండ : అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలోని 4వ పెద్దమ్మగడ్డ, 5వ డివిజన్ కొత్తూరు జెండా కమ్యూనిటీ హాళ్లలో గురువారం నిర్వహించారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వార్డు సభలలో ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందించిన సందేశాన్ని కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ చదివి వినిపించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజలకు మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంపు గురించిన ఆరు గ్యారంటీలను అధికారంలోనికి వచ్చిన తరువాత అమలు చేస్తామని హామీ ఇచ్చామని పేర్కొన్నారు. ప్రజా ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తప్పకుండా అమలు చేస్తామన్నార ప్రభుత్వ పథకాల కోసం ప్రజలకు దరఖాస్తు పత్రాలను పూర్తిస్థాయిలో అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టారన్నారు. రేషన్ కార్డు లేకపోయినా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజా పాలనలో భాగంగా వచ్చిన దరఖాస్తులను ఈ డివిజన్లలో ఏర్పాటుచేసిన కౌంటర్ల వద్ద అధికారులకు ప్రజలు సమర్పించారు. అదేవిధంగా కౌంటర్ల వద్ద వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండీ.అజీజ్ ఖాన్, వరంగల్ మహానగర పాలక సంస్థ కమిషనర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ మహేందర్ జీ, సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.ఏ.భారీ, ఏసీపీ కిరణ్ కుమార్, ఆర్డీవో ఎల్.రమేష్, తహసీల్దార్ విజయ్ కుమార్, నోడల్ అధికారి మేన శ్రీను, కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, తోట వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, సిబ్బందితో పాటు ఆయా డివిజన్ల ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

వరంగల్ వాయిస్, మరిపెడ : మరిపెడ మున్సిపాలిటీ లోని సీతారాంపురం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామచంద్రు ఆధ్వర్యంలో పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని వారి బాటలో నడిచి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. అలాగే బదిలీ అయిన ఉపాధ్యాయులను వారి సేవలను కొనియాడారు. ఈ పాఠశాలలో పనిచేసిన సీతారాంపురం పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు డీఎస్సీ ఎన్ మాధురి, ఇదే పాఠశాలలో పనిచేసిన తేళ్ల శ్రీనివాస్ పదోన్నతిపై ప్రధానోపాధ్యాయులుగా వెళ్లడం, అలాగే ఫిరోజ్ ఖాన్, నగేష్ భూక్యా, శౌరి, నిర్మల బదిలీపై వెళ్లారు. అలాగే ఈ పాఠశాలకు వేరువేరు పాఠశాలల నుంచి బదిలీపై వచ్చిన వారు ప్రధాన ఉపాధ్యాయులు రామచంద్రు ఇతర ఉపాధ్యాయులు సునీల్ కుమార్, అనురాధ, కేదారిలకు ఆత్మీయ ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, ఎస్ఎంసీ చైర్మన్ రమేష్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

అద్దె బస్సుల ఓనర్లను ఆదుకోవాలి

వరంగల్ వాయిస్, తొర్రూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ప్రయాణికులు ఎక్కడ వలన అధిక లోడు భారంతో కేఎంపీఎల్ కోల్పోవడమే కాకుండా టైర్ పంచర్, ఇతర రిపేర్లు వస్తుండడంతో అద్దె బస్సుల ఓనర్లు నష్టపోవాల్సి వస్తుందని ఆర్టీసీ యాజమాన్యం అద్దె బస్సుల ఓనర్లను గుర్తించి వారిని ఆదుకోవాలని అద్దె బస్సుల ఓనర్స్ అసోసియేషన్ వరంగల్ రీజినల్ అధ్యక్షుడు మారుపెల్లి రామిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపో మేనేజర్ పరిమళ కు అద్దె బస్సుల తొర్రూరు డిపో అధ్యక్షుడు హనుమాండ్ల రామిరెడ్డి ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ యజమాన్యం స్పందించి ఆర్థికంగా నష్టపోతున్న అద్దె బస్సుల ఓనర్లను సంస్థాగతంగా ఆదుకోవాలని కోరారు. అనంతరం వినతి పత్రం తీసుకున్న డిపో మేనేజర్ పరిమళ స్పందించి దరఖాస్తును పై అధికారులకు తెలియజేస్తానని హామీ ఇచ్చారు. తొర్రూరు డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేసిన వారిలో హైయర్ బస్సు ఓనర్స్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు జన్నపురెడ్డి వెంకటరెడ్డి, సభ్యులు సుధాకర్, హనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి ఉన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

వరంగల్ వాయిస్, శాయంపేట : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందే విధంగా ప్రజా పాలన సాగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అభయ హస్తం ఆరు గ్యారెంటీల పథకాల అమలు నిర్వహణకు గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభకు సర్పంచ్ కందగట్ల రవి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలలో రెండు పథకాలు ఈ నెల 7న ప్రారంభించినట్లు, మిగతా పథకాల అమలుకు గ్రామాలలో గ్రామసభల ద్వారా లబ్ధిదారు ఎంపిక పారదర్శకంగా చేపడుతున్నామని తెలిపారు. ఆరు లేని ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీలను వర్తింప చేస్తామన్నారు. శాయంపేట మండలానికి అంబులెన్స్ సౌకర్యం త్వరలోనే కల్పిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించేందుకు భూపాలపల్లి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రతి బుధవారం అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎమ్మెల్యేగా ఎన్నికై మొదటిసారిగా వచ్చిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ, ఎంపీటీసీ బాసని చంద్రప్రకాష్, స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్, తహసిల్దార్ సుభాషిని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, అధికార ప్రతినిధి చిందం రవి, నాయకులు దుబాస్ కృష్ణమూర్తి, బాసని శంకర్, మారపల్లి రాజేందర్, మారపల్లి కటయ్య, వరదరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు చింతల రైపాల్, మారెపల్లి రవీందర్, సాదు నాగరాజు, కుమారస్వామి, చిరంజీవి పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

వరంగల్ వాయిస్, హనుమకొండ : ఉమ్మడి వరంగల్ జిల్లా ఆటో డ్రైవర్స్ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో పత్రికా సమావేశం నిర్వహించారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత ప్రయాణంతో ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్ల జీవనోపాధిపై నూతన ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ముఖ్యంగా ఆటోడ్రైవర్ల సహజ మరణానికి రూ. 5లక్షల ఎక్స్ గ్రేషియా కల్పించాలని, 50 ఏళ్లు పైబడిన ఆటోడ్రైర్లకు రూ.5వేల పింఛన్, వారి పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలలో 50 శాతం రిజర్వేషన్, ఫైనాన్స్ వేధింపులకు అడ్డుకట్ట వేసి, ప్రతి ఆటోకు ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చెల్లించాలని, ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ కు ప్రతి నెల రూ.15000 చొప్పున జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఆటో డ్రైవర్స్ జేఏసీ గౌరవ అధ్యక్షుడు చిర్ర రమేష్, చైర్మన్ ఎండీ అంకూషావలి, ముఖ్య సలహదారులు వేల్పుల సాంబయ్య, కన్వీనర్ దేవర మల్లేష్, గడ్డం నరహరి, కే.రవి, ఎం.అయిలయ్య, మామిడాల వెంకన్న, పిట్ట ప్రకాశ్, ఎన్. నవీన్, సదానందం, ఎం. నగేష్, పి.లక్ష్మయ్య, ఓరుగంటి సదానందం, బి. శంకర్ నాయక్, ఎం శ్రీనివాస్, కే. ఎల్లయ్య, కర్ణాకర్, రాజేందర్, బింగయ్య, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

వరంగల్ వాయిస్, కాజీపేట : మడికొండ చౌరస్తాలో మాజీ కార్పొరేటర్, కాజీపేట మండల అధ్యక్షులు తొట్ల రాజు యాదవ్ ఆధ్వర్యంలో 139వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మడికొండ చౌరస్తాలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, విద్య, వైద్యం, టెలికాం రంగాన్ని, ఐటీ , వ్యవసాయ రంగాన్ని, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంటెస్ట్ కార్పోరేటర్ వస్కుల శంకర్, సీనియర్ నాయకులు బిల్లా రవీందర్, జ్యోతి అమర్నాథ్, దువ్వ విజయ్, నీలం రజిని వేణు యాదవ్, దువ్వ శేఖర్, దువ్వ చిన్న కుమార్, రాజయ్య, వస్కుల నాగరాజు, శివ, నాగరాజు, కొప్పుల నవీన్ యాదవ్, భాస్కర్, ఆరే రమేష్, సంపత్ రెడ్డి, అప్పి, శివ, వినయ్, వేణు, గోపి, సాయిలు, శంకర్, యాకయ్య, కుమార్, రాజు, యాదగిరి, జితేందర్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపూర్‌లో ..

వరంగల్ వాయిస్, ములుగు : ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుక సంబరాలు ఘనంగా వెంకటాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ, ఎందరో గొప్ప నాయకులను, దేశంలోని ప్రతి ఒక్క నాయకుడికి పునాది కాంగ్రెస్ పార్టీ అంటూ చరిత్ర గురించి తెలియజేసుకుంటూ సంబరాలు చేసుకున్నారు. వెంకటాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్ యూఐ ములుగు జిల్లా అధ్యక్షుడు మామిడి శెట్టి కోటి, రామన్నాపూర్ సర్పంచ్ తుమ్మేటి రాజిరెడ్డి, వెంకటాపూర్ ఎంపీటీసీ జంగిలి శ్రీలత రవి, వెంకటాపూర్ మండల యూత్ అధ్యక్షుడు కట్టేకోళ్ల వెంకటేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు మూడు వీరేష్ నాయక్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాకీర్, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామాల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

MEGAPOWER STAR
RAM CHARAN

హైదరాబాద్‌లో గేమ్ ఛేంజర్

తదుపరి షెడ్యూల్ మొదలు పెట్టిన శంకర్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం గేమ్‌ఛేంజర్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న గేమ్ ఛేంజర్ షూటింగ్ దశలో ఉంది. కాగా ఎప్పుడూ ఏదో ఒక అప్‌డేట్ నెట్టింట హల్ చల్ చేస్తూనే ఉంది. లేటెస్ట్ షూటింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. తాజా సమాచారం ప్రకారం గేమ్ ఛేంజర్ నయా షెడ్యూల్ షూటింగ్ నేడు హైదరాబాద్‌లో షురూ అయింది. శ్రీకాంత్, సముద్రఖని, ఎస్‌జే సూర్య ఇతర నటీనటులపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారని టాక్.. కాగా రాంచరణ్ త్వరలోనే సెట్స్‌లో జాయిన్ కాబోతున్నాడట.

గేమ్‌ఛేంజర్‌లో రాజోలు భామ అంజలి, బాలీవుడ్ నటుడు హ్యారీ జోష్, ఎస్‌జే సూర్య, నవీన్ చంద్ర, శ్రీకాంత్, సముద్రఖని, జయరాయ్, సునీల్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్, హై టెక్నికల్ వాల్యూస్‌తో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. గేమ్ ఛేంజర్‌కు పాపులర్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రానికి ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నాడు. రాంచరణ్ మరోవైపు ఉప్పెన ఫేం బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో ఆర్‌సీ 16కు కూడా ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఈ మూవీలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో సాయిపల్లవిని తీసుకున్నట్టు వార్తలు వస్తుండగా.. రాంచరణ్ టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

విజయ్‌కాంత్ మృతికి టాలీవుడ్ దిగ్భ్రాంతి

చిరు, పవన్ కళ్యాణ్, మోహన్ బాబుల సంతాపం

డీఎండీకే అధ్యక్షుడు, సినీ నటుడు విజయకాంత్ మరణం వార్తతో కోలీవుడ్‌తోపాటు సౌత్ సినిమా ఇండస్ట్రీ తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది. సినీలోకం కెప్టెన్ అని పిలుచుకునే మనిషి దూరమయ్యాడంటూ కన్నీరు మున్నీరవుతున్నారు. ఈ మేరకు పలు సినీ సెలబ్రిటీలు విజయకాంత్ కు సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు. 'మన 'పురట్చి కలైంగర్', 'కెప్టెన్' విజయకాంత్ ఇకలేరని తెలిసి గుండె బద్దలైనట్టయింది. ఆయన గొప్ప వ్యక్తి. మాస్ హీరో. మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి. తెలివైన రాజకీయ నాయకుడు. డైరెక్ట్‌గా తెలుగు చిత్రాల్లో నటించనప్పటికీ ఇక్కడ కూడా ఎంతోమంది సినీ ప్రేమికుల ప్రేమను పొందారు. ఇప్పుడు తిరిగిరాని లోకాలకు వెళ్లి శూన్యాన్ని మిగిల్చారు. ఆయన అభిమానులకు, కుటుంబ సభ్యులకు నా సానుభూతి తెలుపుతున్నా. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నా' అని చిరంజీవి ట్వీట్ చేశారు. విజయకాంత్ గారు కన్నుమూశారని తెలిసి చింతిస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. విజయకాంత్ గారిని చివరిసారి 2014లో పార్లమెంట్ సెంట్రల్ హాల్లో కలిశాను. తమిళనాడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాదగ్గ నాయకుడు అని ఎందరో భావించారు. ఆయన రాజకీయ వారసత్వాన్ని ఆయన సతీమణి శ్రీమతి ప్రేమలత గారు కొనసాగిస్తారని ఆశిస్తున్నానని పవన్ కల్యాణ్ నివాళి అర్పించారు. 'నా మిత్రుడు, దిగ్గజ నటుడు విజయకాంత్ మృతి చెందడం బాధాకరం.ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని నటుడు, నిర్మాత డాక్టర్ మోహన్‌బాబు తెలిపారు. విజయకాంత్ గారి మరణం విచారకరం. నా మొదటి సినిమానే విజయకాంత్‌తో కలిసి నటించే అవకాశం రావడం నా అదృష్టం. ఎన్నో సలహాలిచ్చారు. ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటానని నటుడు సోనుసూద్ తెలిపారు.

మార్నింగ్ షోలు రద్దు చేసిన థియేటర్లు

తమిళ నటుడు, డీఎండీకే అధినేత కెప్టెన్ విజయకాంత్ మృతితో కోలీవుడ్‌లో విషాదం అలముకుంది. శ్వాస సంబంధిత సమస్యతో చెన్నైలోని మియోట్ దవాఖానలో చేరగా.. కొవిడ్ నిర్ధారణ అయింది. ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడుతుండటంతో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందిస్తుండగా.. విజయకాంత్ తుదిశ్వాస విడిచారు. విజయకాంత్ మృతికి సంతాపంగా తమిళనాడు వ్యాప్తంగా థియేటర్లలో మార్నింగ్ షోలను రద్దు చేశారు. కెప్టెన్ విజయకాంత్ సార్ మనల్ని విడిచి వెళ్లిన నేపథ్యంలో సంతాపంగా మార్నింగ్ షో రద్దు చేశామని, రెగ్యులర్ షోలను మధ్యాహ్నం 2:30 గంటల నుంచి షురూ చేస్తామని థియేటర్ల యాజమాన్యాలు ప్రకటించాయి. 71 ఏండ్ల విజయకాంత్ ఏడాది కాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు.

MASS MAHARAJA
RAVI TEJA

ఈగిల్ నుంచి పాట విడుదల

టాలీవుడ్ హీరో రవితేజ కాంపౌండ్ నుంచి వస్తున్న తాజా చిత్రం ఈగల్ కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేస్తున్నాడు. అనుపమ పరమేశ్వరన్ , కావ్య థాపర్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా ఏదో ఒక అప్‌డేట్ అందిస్తున్నారు టీం మెంబర్స్. ఈగల్ నుంచి సెకండ్ సింగిల్ అప్‌డేట్ అందించారు. తాజాగా మేకర్స్ ఈగల్ నుంచి గల్లంతే గల్లంతే అంటూ సాగే రెండో పాటను మేకర్స్ లాంఛ్ చేశారు. రవితేజ, కావ్యథాపర్ మధ్య వచ్చే ఈ సాంగ్ ఫీల్ గుడ్ మెలోడీ ట్రాక్‌తో మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేసేలా సాగుతుంది. ఇప్పటికే లాంఛ్ చేసిన ంజీటబిఓజీఈరజీ లిరికల్ వీడియో సాంగ్ ఊరమాస్ స్టెప్పులతో సాగుతూ అభిమానులు, మూవీ లవర్స్‌ను ఫుల్ ఎంటర్‌టైన్ చేస్తోంది. ఈగల్‌లో నవదీప్, శ్రీనివాస్ అవసరాల, మధుబాల కీలక పాత్రలు పోషిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన ఈగల్ పోస్టర్లు, స్టైలిష్ లుక్, ట్రైలర్ అప్‌డేట్ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ.. సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. విషం మింగుతాను.. విశ్వం తిరుగుతాను.. ఊపిరి ఊదుతాను.. కాపలా అవుతాను.. విధ్వంసం నేను.. విధ్వంసాన్ని ఆపే వినాశనం నేను.. అంటూ ట్రైలర్‌లో మాస్ మహారాజా రవితేజ స్టైల్‌లో సాగుతున్న మార్క్ డైలాగ్స్ అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.

ప్రజాపాలన సందడి

పెద్ద ఎత్తున తరలి వచ్చిన జనం

దరఖాస్తు ఫారాలు లేక పడిగాపులు

పరిశీలించిన స్థానిక కార్పొరేటర్లు, అధికారులు

వరంగల్ వాయిస్, వరంగల్ : ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలన సందడి నెలకొంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలకు గురువారం నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు. ప్రభుత్వం జారీ చేసిన దరఖాస్తు ఫారంలోనే వివరాలు నింపి సమర్పించాలన్న ప్రచారంతో జనం పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఉదయం నుంచే ఫారాల కోసం క్యూ కట్టారు. అయితే చాలినన్ని ఫారాలు లేకపోవడంతో ప్రజలు పడరాని పాట్లు పడ్డారు. కొన్ని ప్రాంతాల్లో దరఖాస్తు ఫారాలకోసం జనం ఎగపడడంతో తోపులాట జరిగింది. ఫారాలు వచ్చిన గంటలోపే అన్నీ అయిపోవడంతో గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వచ్చింది. అయితే జిరాక్స్ కాపీలను కూడా అనుమతిస్తామంటూ నగర కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రకటించడంతో జనం శాంతించారు.

40వ డివిజన్లో..

రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రజా పాలనలో భాగంగా కుటుంబ వివరాలను దరఖాస్తు ద్వారా సంబంధిత అధికారులకు అందజేయాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరపల్ల రవి కోరారు. ఉర్సు సీఆర్ సీ భవన్ లో గురువారం మొదటి రోజు నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ప్రతి ఇంటికి ప్రభుత్వం తరఫున దరఖాస్తు ఫారాలను ఉచితంగా పంపిణీ చేస్తారన్నారు. అట్టి దరఖాస్తును పూర్తి చేసి సీఆర్సీ భవన్ లో అందజేయాలన్నారు. దరఖాస్తులు నింపలేని వారు ప్రభుత్వం తరపున నియమించిన సిబ్బంది సహకారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా పాలన ఇంచార్జ్ బిల్ కలెక్టర్ రాజ్ కుమార్, మెప్మా అర్పీలు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా పాలనను పరిశీలించిన సీపీ

వరంగల్ వాయిస్, వరంగల్ : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన నిర్వహణ తీరు, పోలీస్ బందోబస్తు తీరును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం పరిశీలించారు. ఇందులో భాగంగా హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం, పలివేల్పుల గ్రామాల్లో ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో దరఖాస్తులు అందజేయటానికి వచ్చిన వృద్ధ మహిళలతో కొద్ది సేపు ముచ్చటించారు. దేని గురించి దరఖాస్తు చేసుకుంటున్నావంటూ ఆరీ తీశారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు.

క్షేత్రస్థాయిలో కమిషనర్..

నగరంలోని 27 డివిజన్ స్టేషన్ రోడ్డు బాబూజీ కమ్యూనిటీ హాల్లో ప్రజా పాలన ఆరు గ్యారెంటీ కార్డులు స్వీకరణ కార్యక్రమాన్ని వరంగల్ నగరపాల సంస్థ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాష పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాషాపాక సదానందం, బండి సుధాకర్, మంద శ్రీనివాస్, ఎర్రం కమల్, పొలెపాక విశాల్, కొండమీది సదానందం, ఎర్రం లక్ష్మణ్, గూడ శారద, నయీమా, గూడ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం, ఆరు గ్యారెంటీల దరఖాస్తు ఫారాల స్వీకరణపై అందోళన అవసరం లేదని 40వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మద్య విమోచన ప్రచార కమిటీ మాజీ డైరెక్టర్ దాసి రాందేవ్ సూచించారు. ఈ మేరకు ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బత్తిని వసుందర, బి.అఖిల్, బి.నవీన్, కట్కూరి రాజేష్, ఎం.చందు, బి.కిరణ్, జి.గోపి తదితరులు పాల్గొన్నారు.

32వ డివిజన్లో..

వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ పరిధిలోని ఎస్ ఆర్ ఆర్ తోట భగత్ నగర్ మహిళా కమ్యూనిటీ హాల్ లో ప్రజా పాలన దరఖాస్తుల కేంద్రాన్ని స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి ముఖ్య అతిథిలుగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, అర్ పీలు, డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

జిరాక్స్ ఫారం కూడా ఆమోదిస్తాం..

బల్దియా పరిధిలోని ఏ కేంద్రంలోనైనా సమర్పించవచ్చు

కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా



వరంగల్ వాయిస్, వరంగల్ : ప్రజా పాలన అభయ హస్తం ఆరు గ్యారంటీలకు జిరాక్స్ ఫారం ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా సూచించారు. దరఖాస్తుల సమర్పణపై ఆందోళన అవసరం లేదన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు వారం రోజుల పాటు గ్రేటర్ పరిధిలోని 66 డివిజన్లలో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. అయితే డిసెంబర్ 31, జనవరి 1 సెలవు రోజులైనందున దరఖాస్తుల స్వీకరణ ఉండదన్నారు. అభయహస్తం 6 గ్యారంటీలకు కుటుంబం నుంచి ఒకే దరఖాస్తు మాత్రమే సమర్పించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గడప గడపకు వెళ్లి దరఖాస్తు ఫారాల అందజేత, స్వీకరణ ఉండదన్నారు. ఆయా డివిజన్లలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించి, రసీదు పొందాలన్నారు. బ్లాక్ అండ్ వైట్ జిరాక్స్ తీసిన ఫారం ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. బల్దియా వ్యాప్తంగా ఉన్న 66 డివిజన్ లలోని ఏ కేంద్రంలోనైనా పూర్తి చేసిన దరఖాస్తులు సమర్పించవచ్చన్నారు. రేషన్ కార్డు ఉంటేనే దరఖాస్తు చేయాలి అనే నిబంధన లేదన్నారు. ఆధార్ కార్డ్ జిరాక్స్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రజలు అందజేసే ప్రతి దరఖాస్తును స్వీకరిస్తామన్నారు. వదంతులు నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దని కమిషనర్ సూచించారు. జిరాక్స్ కేంద్రాల యాజమాన్యాలు ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వారిపై కేసులు నమోదు చేస్తామని రిజ్వాన్ బాషా హెచ్చరించారు.

దాడులను నిరసిస్తూ జర్నలిస్టుల నిరసన

వరంగల్ వాయిస్, ఎంజీఎం : పాత్రికేయులపై వరుసగా జరుగుతున్న దాడులను నిరసిస్తూ గురువారం ఎంజీఎం కూడలిలో జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం ఎంజీఎం ఆస్పత్రిలో జర్నలిస్టుపై పీజీ డాక్టర్ల దాడిని వారు తీవ్రంగా ఖండించారు. నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎంజీఎం ఆసుపత్రతిలోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఇలాంటి దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. దాడులు ఆపకుంటే వారి కార్యక్రమాలను బహిష్కరిస్తామంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ADVERTISEMENT
FOR JOB OPPORTUNITY

Indira IT Pvt. Ltd. Invites applications to step into the role of Bench Sales Recruiter with this fulltime opportunity.

Post	Max Age	Qualification
Bench sales Recruiter	30	B. Tech and M. Tech

Requirements:
- Freshers and Experience
- Strong Communication Skills
- Able to work in Night shifts
- Working cooperatively with the team
- On-site role (No Remote)

Walk in: 27th Dec 2023-6th Jan 2024
6:30 pm to 10:00 pm IST

Office: H.No. 24/2/292- G 103,
MM Towers, Ramakrishna colony, Hanumakonda
J6300298775
Email: tarun@intsystech.com

3వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
Sigma The Healing Touch HOSPITAL
LAPROSCOPIC & DIALYSIS CENTER
సిగ్మా హాస్పిటల్
లాపరోస్కోపిక్ &
డయాలసిస్ సెంటర్
Opp: New Bus Stand, Hanamkonda. న్యూ బస్టాండ్ ఎదురుగా, హన్మకొండ
Contact :+91 988 5888 602, 988 5888 605

డా॥ బింగి శ్రీనివాస్
M.D. (Gen. Medicine), జనరల్ ఫిజిషియన్
అసోసియేట్ ప్రొఫెసర్ : డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెడిసిన్
KMC/MGM హాస్పిటల్, వరంగల్

డా॥ బి.పూర్ణచందర్
M.S. (Gen. Surgeon)
జనరల్ &
లాప్రోస్కోపిక్ సర్జన్

డా॥ బింగి విద్యా స్రవంతి
B.D.S., F.I.C.E.
కాస్మెటిక్, డెంటల్ సర్జన్ &
దంత వైద్య నిపుణులు

డా॥ ఆర్. శ్రీవిద్య
M.S. (OBG)
స్త్రీల వైద్య నిపుణులు &
గైనకాలజిస్ట్

- 50 Beded Hospital
- IP & OP Surgical & Emergency Services
- Operation Theatre
- Critical Care

Consultants (కన్సల్‌టెంట్స్) :
- జనరల్ ఫిజిషియన్
- జనరల్ & లాప్రోస్కోపిక్ సర్జన్
- న్యూరో సర్జరీ
- స్త్రీల వైద్య నిపుణులు (గైనకాలజిస్ట్)
- క్రిటికల్ కేర్
- స్కిన్, కాస్మోటాలజీ
- ఆర్థో (ఎముకల వైద్య నిపుణులు)
- సర్జికల్ గ్యాస్ట్రో
- దంత వైద్య నిపుణులు
- యూరాలజి
- నెఫ్రాలజి (కిడ్నీ వైద్య నిపుణులు)
- Plastic Surgery
- Maxillo Facial Surgery
- Rheumatology
- మానసిక వైద్య నిపుణులు (Psychiatry)

A. VISHWANATH, PRO
99494 37886, 9885889048
S. SATHYAM, PRO
7675878361
24/7 Emergency Services

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN
DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com